క్లుప్తంగా

హామీల అమలులో విఫలం

సంస్థాన్ నారాయణపురం: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజే పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లందేవిచెర్వు, పుట్టపాక, మర్రిబావితండా గ్రామాల్లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, బచ్చన బోయిన దేవందర్, జక్కలి రాజు, భాస్కర నరసింహ, వంగరి రఘు, నందగిరి జగత్‌కుమార్, సంపతి సుధాకర్‌రెడ్డి, బూస శ్రీనివాస్, సుర్వి సురేష్, వంటల గణేష్, గోదమగడ్డ జంగారెడ్డి, నెల్లికంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ధర్మబద్ధంగా జీవించాలి

రాజాపేట : ప్రజలు ధర్మబద్ధంగా జీవించాలని ప్రముఖ ఆస్ట్రాలజీ డాక్టర్ ప్రదీప్‌జోషి అన్నారు. బుధవారం మండలంలోని రేణికుంట పరిధిలోగల శ్రీగిరి సంకల్పసిద్ధి శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్మాణంలో పలు సూచనలు తెలియజేశారు. ఆయన వెంట కూర నాగరాజు, బాలస్వామి, రేగొండ పాండురగం, సత్యనారాయణ పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన నాయకులు

యాదగిరిగుట్ట: మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మదర్‌డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ సెక్రటరీ పాపట్ల నరహరి, నాగరాజు, వెంకటయ్యగౌడ్, వెంకటేష్‌గౌడ్, ఆవుల సాయి యాదవ్, శారాజీ రాజేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు

ఆత్మకూరు(ఎం): తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఎంపీడీఓ రాములు నాయక్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు నోముల స్వామి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూరెళ్ల కిష్టయ్య, కార్మికులు యాదయ్య, నర్సింహ, పద్మ, యాదయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

మోటకొండూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజ్ గౌడ్, కొల్లూరి ఆంజనేయులు, సుధాకర్, యాదయ్య, లక్ష్మి, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

వలిగొండ : గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండలంలోని గోకారం పంచాయతీ కార్యదర్శికి డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నారి వెంకటేష్, నారి రామస్వామి, మందుల యాదయ్య, రావుల ఈశ్వరయ్య, నర్సింహ, బీరప్ప, రమేష్, బాలకృష్ణ, కొమ్ము నరేష్, నర్సింహ, చంద్రయ్య, కడగంచి శివయ్య, కొమ్ము యాదయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని..

యాదగిరిగుట్ట రూరల్: పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఉపాధి హామీ ఉద్యోగులు బుధవారం ఎంపీడీఓ నవీన్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎర్ర నారాయణ, లింగంపల్లి నర్సయ్య, బాలయ్య, టీఏ వెంకటేశం, సీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీహరి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూధగాని శ్రీహరి, ఉపాధ్యక్షుడిగా పెంట రమేష్, జనరల్ సెక్రటరీగా ఐరెని కృష్ణ ఎన్నికయ్యారు.

ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడిగా నర్సింహాచారి

వలిగొండ : మండల కేంద్రంలో బుధవారం ఏఐవైఎఫ్ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారోజు నర్సింహాచారి, కార్యదర్శిగా సుద్దాల సాయి కుమార్, ఉపాధ్యక్షుడిగా కూరెళ్ల దేవేందర్, సహాయ కార్యదర్శిగా గుండెగాని నాగరాజు, కోశాధికారిగా మేడి దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణ కుమార్, రాజు, వినయ్, ప్రదీప్,లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఫతే మహమ్మద్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

భువనగిరిటౌన్ : మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఫతే మహమ్మద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఫతే మహమ్మద్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, పోత్నక్ ప్రమోద్‌కుమార్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, మజహర్ ఉన్నారు.

మురుగు.. ఇక కనుమరుగు

- కొమ్మాయిగూడెం రోడ్డు వెంట అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు
- త్వరలో ప్రారంభం కానున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



పోలీస్‌స్టేషన్ ముందు నుంచి పారుతున్న మురుగునీరు

రామన్నపేట : మండలకేంద్రంలోని కొమ్మాయిగూడెం రోడ్డు వెంట అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి రూ.10లక్షలు మంజూరయ్యాయి. వారం రోజుల్లో పనులు కూడా ప్రారంభకానున్నాయి. దీంతో ఎన్నో ఏళ్లుగా మురుగు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మురుగునీరంతా రోడ్డుపైనే..

మండలకేంద్రంలోని కొమ్మాయిగూడెం ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంట గల సినిమా టాకీసు నుంచి పోలీసుస్టేషన్ వరకు మురుగు కాలువలు లేవు. గతంలో నిర్మించిన చిన్న మురుగు కాలువ భూమిలో పూడిపోయింది. రోడ్డువెంట, రోడ్డు వెనుకాల నివాస గృహాల నుంచి వచ్చే మురుగునీరంతా ఎన్నోఏళ్లుగా రోడ్డుపై పారుతోంది. పోలీస్‌స్టేషన్, అయ్యప్ప గుడి పరిసరాల్లో నిత్యం మురుగునీరు ప్రవహిస్తుంది. దీంతో రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే సందర్శకులు, గుడికి వెళ్లే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురుగునీరంతా రోడ్డుపై నిల్వ ఉండి దుర్వాసన వస్తుండడం, దోమలు, పందులు స్వైరవిహారం చేస్తుండడంతో సమీపంలోని ఇళ్లలో ఉండే ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. సమస్య తీవ్రతను స్థానిక నాయకులు ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లడంతో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి రూ.10లక్షలు మంజూరు చేయించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయి. కొమ్మాయిగూడెం రోడ్డు వెంట అండర్‌గ్రౌండ్ నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంతోషంగా ఉంది



కొమ్మాయిగూడెం ఆర్ అండ్ బీ రోడ్డు మురిగు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్లలోని నీరు రోడ్డు మీదకు రాకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండడం లేదు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉంది. డ్రెయినేజీ పనులు పూర్తయితే ఎన్నో ఏళ్లు పడుతున్న ఇబ్బందులు తొలగనున్నాయి. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– బి.గోవర్ధనాచారి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలో ప్రైవేట్ వే బ్రిడ్జి కాంటాలు ఏర్పాటు చేయడంపై మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వేబ్రిడ్జిలపై చర్య తీసుకోవాలని ఎ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు, మిల్లుల అలాట్‌మెంట్‌లు, జియో ట్యాగింగ్‌లు, లారీల ట్రాన్స్‌పోర్టు వేగవంతంగా సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ సత్యనారాయణ, డీఆర్‌డీఏ ఏపీడీ నాగిరెడ్డి, జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లయ్ అధికారి రోజారాణి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీధర్, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.సమీరుద్దిన్, పోచం జగన్, విద్యాసాగర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, సింగిల్‌విండో సీఈవో కొణతం వరలక్ష్మి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్‌లు నరహరి, వేణు, కారుపోతుల శ్రీనివాస్, వేణు, బొడ్డుపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన అమృతం సుదర్శన్‌కు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతుల వెంకటేశ్‌యాదవ్, చిలుకల సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామానికి చెందిన మందుల సోమరాములుకి రూ.51వేలు, చింతల మంజులకి రూ .54వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అందజేశారు. కార్యక్రమంలో బాకీ బాలయ్య, కొమ్మిడి లింగారెడ్డి, నిమ్మనగోటి యాదరాములు, లింగయ్య, రవీందర్,వెంకన్న, లక్ష్మయ్య, సూర్య, మధు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట : సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ డీటీ శైలజ, ఆర్‌ఐ శోభ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాజీసర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, గుత్తా నర్సింహారెడ్డి, మాజీఎంపీటీసీ ఎండీ రెహాన్, గాదె శోభారాణి, జినుకల ప్రభాకర్, మారెపల్లి మల్లారెడ్డి, ఎండీ జమీరొద్దిన్, ఎండీ నాజర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం, వావిళ్లపల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు గడ్డం రవి, యాదయ్య, బెల్లంకొండ శంకరయ్య, జక్కలి ఐలయ్యయాదవ్, గడ్డం శంకరయ్య, జంగయ్య, పెంటయ్య, జానీ, లక్ష్మయ్య, మల్లయ్య, కప్పల నర్సింహ్మ, ఎదుటి తిరుమలేష్, నర్సింహ, రాజు, డీలర్లు కొన్‌రెడ్డి లక్ష్మయ్య, జగదీశ్వరీ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో బుధవారం తహసీల్దార్ అనిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజుగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, సుధాకర్ గౌడ్, బల్ల యాదేష్, చిమ్మి సత్యనారాయణ, ఇంజ నరేష్, పొట్టబత్తిని వెంకటేశం, ఐరేని నవీన్, బత్తిని సుధాకర్ గౌడ్, కళ్లెం పాండు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల వద్ద పీఎం మోదీ ఫొటో పెట్టాలి



భువనగిరిటౌన్ : వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలలో, రేషన్ దుకాణాల వద్ద పీఎం నరేంద్ర మోదీ ఫొటో పెట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జిల్లా కమిటీ అధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి సి. జగన్మోహన్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, నాయకులు చందా మహేందర్ గుప్తా, దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్, పట్నం కపిల్, ఛిరిక సురేష్ రెడ్డి, బాల్ రెడ్డి, మంగు నరసింహారావు, రాళ్ల బండి కృష్ణ చారి, రత్నపురం శ్రీశైలం, కానుకుంట రమేష్, కొలిచెలిమా మల్లికార్జున్, గుర్రం ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎం): రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోదీ ఫొటో పెట్టా లని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ వి. లావణ్యకు వినతి పత్రం అందజేశారు. ప్రతి యూనిట్‌కు ఇస్తున్న ఆరు కిలోల బియ్యంలో ఒక కిలో బియ్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుండగా, అయిదు కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోతో పాటు పీఎం నరేంద్ర మోదీ ఫొటోను పెట్టాలని కో వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు లోడి వెంకటయ్య, యాస వెంకట్‌రెడ్డి, మజ్జిగ నరేష్, నరసింహరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషిచేయాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూరు : సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు



భువనగిరిటౌన్ : సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గౌడ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య గౌడ్, నాయకులు రాచకొండ బాలరాజు, మెరుగు యాదగిరి, తండ సత్తయ్య, సూదగాని పాండు, కారుపోతుల శ్రీనివాస్, సుంకరి జనార్దన్, బయ్యని రాజు, మొరిగాల వెంకన్న, బీసు మత్స్యగిరి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, పట్టూరి అంజయ్య, బీసు యాదగిరి, కురుమిళ్ల రాములు పాల్గొన్నారు.

భువనగిరి ఖిలాపై..

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నకు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఖిలాపై గల పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ పంజాల జైహింద్ గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ, శంకర్ గౌడ్, పచ్చల జగన్, రఘుబాబు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాయలంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కట్కమోజు ఉషా కిరణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రతి లక్ష్మీనారాయణ, మాజీ వైస్ చైర్మన్ మాయా దశరథ, బీజేపీ జిల్లా నాయకుడు నీలం రమేష్, ఓబీసీ మోర్చా నాయకులు నాగరాజ్, గీస కొండల్, తాడూరి రాజ్ కుమార్, వంతు సన్నీ, పట్నం కపిల్, రాళ్ల బండి కష్ణ చారి, కొల్లోజు సతీష్, బోనగిరి సిద్దు గౌడ్, బట్టు క్రాంతి, కొలిచేలిమ మల్లికార్జున్, సాయి కిరణ్, సంతోష్, సురేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం గౌడ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. గౌడ సంఘం భవనంలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బైరి మహేందర్‌గౌడ్, బాలరాజు, దూడల ప్రవీణ్, చంద్రమౌళి, శంకర్, సిద్దులు, రాజశేఖర్, ప్రవీణ్, రాజు, శంకరయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కూరెల్ల, పోతిరెడ్డిపల్లిలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బీసు చందర్ గౌడ్, పంజాల వెంకటేష్, రంగ సత్యనారాయణ గుండెగాని అయిలయ్య, శ్రీను, నాతి రాజు, బూడిద శేఖర్, రంగ స్వామి పాల్గొన్నారు.

రామన్నపేట : సర్దార్ సర్వాయి పాపన్న వీరోచిత పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ద్యమించాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షుడు ఎర్ర రవిందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కూనూరు మల్లేశం, మునుకుంట్ల లెనిన్, గుణగంటి మల్లేశం, పల్లె మల్లేశం, కొండ శేఖర్, గంగాపురం వెంకటయ్య, బూపతి నర్సింహ, అంతటి మల్లేశం, నరసింహ, శంకరయ్య, గోపాల్, సత్తయ్య, మల్లేశం, కాటయమ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కొండూరు అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు బత్తిని దేవేందర్ గౌడ్, కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్, బందారపు లింగస్వామి గౌడ్, మారగోని నరసింహ గౌడ్, బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, కొండూరు భాస్కర్, బత్తిని నరసింహ గౌడ్ కాసుల వెంకన్న గౌడ్, వెంకటేశం గౌడ్, పబ్బు మల్లయ్య గౌడ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో గౌడసంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిలివేరు బాలరాజుగౌడ్, మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరిగౌడ్, నాయకులు ప్రవీన్‌కుమార్, మహేందర్ గౌడ్, భాస్కర్‌గౌడ్, తిరుమలేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిమిర్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్‌గౌడ్, మొగుదాల స్వామిగౌడ్, సుర్వి చిన్న వెంకటేశంగౌడ్, ముప్పిడి జంగయ్య,బొడిగ పెద్ద అంజయ్య, సురివి కష్టయ్య, మోగదాల యాదయ్య, కష్టయ్య, సురవి కిరణ్, సుర్వి నరేష్, సురేష్, కిరణ్,నర్సింహా, జంగయ్య, సత్తయ్య, స్వామి, అరవింద్ పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో పోలీసుల నిర్బంధాలపై నిరసనలు



భువనగిరిటౌన్ : నల్లజెండాతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు



భువనగిరిటౌన్: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



చౌటుప్పల్ : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూముల పరిరక్షణకు ఉద్యమిస్తున్న విద్యార్థులు, నాయకులపై అక్రమ కేసుల పెట్టడాన్ని ఖండిస్తూ బుధవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, యాదగిరి, వెంకటేష్, కొల్లూరి సిద్దిరాజు, బొడ్డు కిషన్, రాహుల్, నేహాల్, శానగొండ రాము, శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు నిర్బంధించడంపై సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బూర్గు కృష్టారెడ్డి, ఎం డి.పాష, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, బండారు నర్సింహ్మ, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, ధర్మయ్య పాల్గొన్నారు.

వలిగొండ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని ఉద్యమిస్తున్న విద్యార్థులు, నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో రాస్తారో కో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పైళ్ల గణపతి రెడ్డి, కందడి సత్తిరెడ్డి, కల్యూరి రామచందర్, దుబ్బ లింగం, గర్దాసు నరసింహ, చేగురి నరసింహ, రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, యాదగిరి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : హెచ్‌సీయూ భూముల అమ్మకాలను నిరసిస్తూ బుధవారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ కార్యదర్శులు కోట రాంచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, యాదగిరి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, అనసూయ, సాయి, వెంకటేశ్, శ్రీరాములు, సోమయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది దుర్మార్గ పాలన

భువనగిరిటౌన్ : కాంగ్రెస్‌ది దుర్మార్గ పాలన అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం భారతీయ జనతా యువ మోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ కోటి ఆధ్వర్యంలో భువనగిరి లోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాగా దిష్టిబొమ్మ దహనం చేయకుండా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ హెచ్‌సీయూలో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించి కేసులతో కట్టడి చేయాలని ఆలోచిస్తుందన్నారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేపీ నాయకులు చందా మహేందర్ గుప్తా, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి నీలం రమేష్, లక్ష్మీనారాయణ, కోటేష్, శ్రీశైలం, కష్ణ చారి, సంతోష్, నాగరాజు, రామకష్ణ, ఉషాకిరణ్, సురేష్ రెడ్డి, నరేష్, కొండల్, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మోత్కూరు : హెచ్‌సీయూ భూముల వేలాన్ని నిలిపివేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూర్యాపేట బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనివర్సిటీ భూముల వేలం వద్దంటూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బూర మధుసూదన్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, కోకన్వీనర్ కూరాకుల వెంకన్న, నాయకులు ఎడ్ల రాము, కరుణాకర్, తొండ వినోద్, గుంటి సతీష్, కడమంచి సైదులు, వెంకన్న, గణేష్, ఉపేందర్, బాలనర్సయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400ఎకరాల భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు సుంచు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గజెల్లి మహేష్, నాయకులు మహేష్, గట్టు విశాల్, యాస మహేందర్‌రెడ్డి, ఎలగందుల విజయ్, నూనెముంతల విజయ్, అకిరెడ్డి శ్రవణ్ పాల్గొన్నారు.

బైక్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

మోత్కూరు: నడుచుకుంటూ వెళ్తున్న మహిళను బైక్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోత్కూరు పట్టణానికి చెందిన బీసు సరిత చెరువు స్థానిక కట్ట వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా.. వలిగొండ మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో సరిత కుడి కాలు విరిగింది. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో సరితను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలు కావడంతో వారిని కూడా ఆస్పత్రిలో చేర్పించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠద్వారం పక్కన గల గార్డెన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠద్వారం పక్కన గల గార్డెన్‌లో సుమారు 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి పడి ఉండటాన్ని స్థానికులు గమనించి 108 సిబ్బంది, పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అక్కడకు చేరుకుని సదరు వ్యక్తిని పరిశీలించగా.. అప్పటికే మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి పట్టణ సీఐ రమేష్ తెలిపారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులకు పోన్ చేసి నాసి రకంగా రోడ్లు వేస్తున్న కాంట్రాక్టర్‌పై, పర్యవేక్షణ లోపించిన ఇంజనీరింగ్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారివెంట బీజేపీ మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, సతీష్, రాము ఉన్నారు.

వినియోగంలోకి నీటితొట్లు



రాజాపేటలో నీటితొట్టిని శుభ్రం చేసి నీటిని నింపుతున్న పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

రాజాపేట : వేసవి కాలంలో పశువుల దాహార్తి తీర్చేందుకు గతంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటితొట్లు నిరుపయోగంగా ఉండడంపై సాక్షి దినపత్రికలో గత నెల 25న నిరుపయోగంగా నీటితొట్లు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలో నిరుపయోగంగా ఉన్న నీటితొట్లకు బుధవారం మరమ్మతులు చేయించి నీటిని నింపారు.

యువ వికాసంపై అవగాహన

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మీ సేవ నిర్వాహకులకు అగాహన సమావేశం నిర్వహించారు. తెల్ల రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలని అన్నారు. గిర్దవార్‌లు దాసరి శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.

రాజాపేట : రాజీవ్ యువ వికాసం పథకంపై తహసీల్దార్ అనిత ఆధ్వర్యంలో బుధవారం అఖిలపక్ష నాయకులు, కుల సంఘాల నాయకులకు అవగాహన కల్పించారు. సమావేశంలో అఖిలపక్షం నాయకులు తిరుమలేష్, మహేందర్ గౌడ్, జశ్వంత్, సుధాకర్, కరీమ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రాజీవ్ యువ వికాసం పథకంపై బుధవారం తహసీల్దార్ వి. లావణ్య, ఎంపీడీఓ రాములు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మీ సేవా నిర్వాహకులు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ షఫీయొద్దీన్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, యాస లక్ష్మారెడ్డి, జి. సోమనర్సయ్య కాశీనాథ్, ముత్యాలు, మీ సేవా నిర్వాహకులు పాల్గొన్నారు.